పత్రికాప్రకటన    కాకినాడ, ఏప్రిల్ 3, 2018.

## జూన్ మొదటి వారంలో ఖరీఫ్ సీజన్ మొదలు కావాలి.
## మే చివరి నాటికి నీరు- చెట్టు పనులు పూర్తి చేయాలి

—జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా.

జిల్లాలో వచ్చే ఖరీప్ సీజన్ పనులు జూన్ మొదటి వారంలో మొదలు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను వ్యవసాయశాఖ సిద్దం చేయాలని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా ఆదేశించారు. మంగళవారం నాడు కాకినాడ కలక్టరేట్‌లో ప్రాధమిక రంగంలోని వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి పనులను కలక్టరు సమీక్షిస్తూ వచ్చే ఖరీప్ సీజన్ జూన్ మొదటివారంలో నాట్లు వేసే విధంగా చర్యలు చేపట్టాలని, దీని కోసం వేసవిలో చిరు ధాన్యాలు పంటను మే నెలాఖరు నాటికి పూర్తిచేయాలన్నారు. ఈ మేరకు జిల్లాలోని సబ్ కలెక్టర్లు, ఆర్ డిఓలు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ఈ మేరకు రైతులకు పంపిణీ చేయడానికి విత్తనాలు, ఎరువులు సూక్ష్మపోషకాలు సిద్దం చేయాలని కలెక్టరు వ్యవసాయ శాఖ జేడిని ఆదేశించారు. జిల్లాలో గత ఖరీప్ సీజన్‌లో పంట దిగుబడి ఆశాజనకంగా వుందని, ప్రస్తుత రబిసీజన్ లో సాగునీటి కొరత ఉన్నప్పటికి వ్యవసాయ మరియు నీటి పారుదల శాఖల సమన్వయం ద్వారా శివారు ప్రాంతాలకు కూడా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ రబీసీజన్ లో కూడా ఉత్పత్తి కూడా మంచి ఫలితాలు వచ్చే అవకాశముందని వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 50-60 బస్తాలు పండే అవకాశముందన్నారు. ఈ రబిసీజన్ లో ఈ నెలాఖరు నాటికి వరి కోతలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ శాఖ అమలు చేసే కార్యాచరణ ప్రణాళికను ఈ నెల 25వ తేదీ నాటికి సిద్ధం చేయాలన్నారు.

### మే నెలాఖరు నాటికి నీరు చెట్టు పనులు పూర్తి చేయాలిః-

జిల్లాలో నీరు-చెట్టు పథకం క్రింద 160 కోట్ల వ్యయంతో వివిధ పనులు మంజూరు చేయడం జరిగిందని, అదే విధంగా మరో 125 కోట్లతో డెల్టా ఆధునీకరణ పనులు కూడా ఈ సీజనులో చేపట్టాలని కలక్టరు సూచించారు. ఈ పనులను వచ్చే 60 రోజుల్లో పూర్తి చేయాల్సిన అవసరముందని, ప్రస్తుతం వినియోగిస్తున్న ప్రొక్లైయినర్లకు అదనంగా మరో 150 ప్రొక్లైనర్లు సేకరించి వినియోగించి ఈ పనులు పూర్తి చేయాలన్నారు. నీరు-చెట్టు పధకం క్రింద మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని, లేకపోతే ఈ పనులను రద్దు చేస్తామని కలక్టరు తెలిపారు. జిల్లాలో ఇరిగేషన్ పనులను నీటి పారుదల శాఖ ఇక నుండి ఆయా ఇంజనీర్ల వారిగా సెక్షన్ వారిగా సమీక్షించడం జరుగుతుందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖల సమన్వయంతో కన్వర్జెన్స్ మోడ్‌లో పనులు చేపట్టడానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రాధమిక రంగంలోని పశు సంవర్ధక, పట్టు, ఉద్యానవన, మైక్రో ఇరిగేషన్ , మత్స్యశాఖలు కార్యాచరణ ప్రణాళికలను శాఖల వారీగా ఈ నెలలో సిద్ధం చేయాలని కలక్టరు ఆదేశించారు. పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రా సిల్క్ ఉత్పత్తిని పెంచాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ సాయికాంత్ వర్మ, కాకినాడ, పెద్దాపురం, రామచంద్రదపురం ఆర్‌డిఓలు ఎల్.రఘుబాబు, విశ్వేశ్వరరావు, ఎన్.రాజశేఖర్, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణారావు, వ్యవసాయ శాఖ జేడి కెఎస్‌వి ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జేడి కె.శివాజి, పట్టు పరిశ్రమల శాఖ డిడి బి.రామరాజు, మైక్రోఇరిగేషన్ పిడి ఎస్.రామ్మోహన్, మత్స్యశాఖ డిడి పి.జయరావు,ఉద్యానవన శాఖ ఏడిలు శ్రీనివాసులు, గోపీ కుమార్, మార్కెటింగ్ శాఖ ఏడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )